విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, ఏప్రిల్ 2024

కాంగ్రెస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యం

- విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి

ఓట్లు అభ్యర్థిస్తున్న మధుసూదన్‌రెడ్డి...

విశాలాంధ్ర-ఉరవకొండ : కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలందరూ కూడా రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాం గ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు విడుదల చేయలేదన్నారు. నిధులు లేకపోవడం వల్ల పారిశుద్ధ పనులు కూడా చేపట్టలేని పరిస్థితి నెలకొన్నది అన్నారు. జిబిసి రైతులు కూడా నకాలంలో నీరందుక పంటలను తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రత్యేకంగా గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా కాలువ తీసుకొస్తే ప్రస్తుత పాలకులు ఒక్క ఎకరాకి కూడా సాగునీటిని అందించలేక పోయారన్నారు. హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులను కూడా పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీటిని అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం మిరప పంట సాగు చేసిన రైతులు ధరలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రైతుల పక్షాన తాను పోరాటం చేస్తానన్నారు. కేంద్రం మరియు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అములు చేయనున్నదని తెలిపారు. విభజన హామీలతో పాటు ప్రతి మహిళకు లక్ష రూపాయల నగదు, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రతి సంవత్సరం 2.20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య నాలుగు వేల రూపాయల పింఛన్లు వికలాంగులకు 6వేలు అందివ్వడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం పార్టీల కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అనంత వెంకట రామిరెడ్డి నామినేషన్

రెండు సెట్ల నామినేషన్ వేసి అనంత వెంకటరామిరెడ్డి

కోర్టు రోడ్డు నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : అనంతపురం జనసంద్రంగా మారింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా వైసీపీఐ శ్రేణులు కదం తొక్కగా.. అనంత వెంకటరామిరెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. కోర్టు రోడ్డు నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్రధాన రోడ్డులో సాగిన నామినేషన్ మహోత్సవ ర్యాలీ ప్రచార రథం ఎక్కిన అనంత వెంకటరామిరెడ్డి అడుగడుగునా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సోమవారం ఉదయాన్నే తన స్వగృహంలో సర్వమత ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత కోర్టు రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అనంత స్వగృహం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమైంది. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నాక రాజ్యాం గ నిర్మాణ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత ఆర్డీఓ కార్యాల యానికి చేరుకుని నామినేషన్ వేశారు.

బైక్ ర్యాలీ.. అనంత వెంకటరామిరెడ్డి నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో వైసీపీ బీసీ విభాగం రీజనల్ ఇన్‌చార్జ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి టవక్ క్లాక్ బ్రిడ్జి మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి టవర్ క్లాక్ వద్ద గజమాలతో సత్కరించారు. ఆ తర్వాత సప్తగిరి సర్కిల్ కూడలి సమీపంలో 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ రిజ్వాన్ ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. అనంతపురం అసెంబ్లీ అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. ఒక నామినేషన్‌ను అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మరో నామినేషన్‌ను వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి ప్రతిపాదించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్‌కు నామినేషన్లను ప్రతిపాదికులతో పాటు అనంత వెంకటరామిరెడ్డి, ఆయన సోదరుడు అనంత సుబ్బారెడ్డి, వైసీపీ అనంతపురం నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, వైసీపీ రీజనల్ డిప్యూటీ కో ఆర్డినేటర్ రాగే పరశురాం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ బీసీ విభాగం రీజనల్ ఇన్‌చార్జ్ రమేష్ గౌడ్‌లు అందించారు.

వైసీపీ అభ్యర్థిగా వై.విశ్వేశ్వరరెడ్డి నామినేషన్

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవ కొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వై. విశ్వేశ్వరరెడ్డి సోమవారం నామినే షన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఉరవకొండ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు అందజేశారు.

ప్రజలను వర్గాలుగా విభిజించి పరిటాల కుటుంబం లబ్ధి..

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: రెండున్నర దశాబ్దాలుగా గ్రామాలను ప్రజలను వర్గాలుగా విభిజించి పరిటాల కుటుంబం లబ్ధి పొందిందని... ఐకమత్యంగా ఉండింటే వారి ఆటలు సాగేవికావని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం చెన్నేకొత్తపల్లి మండలం పైలబోయినపల్లి, కోటంపల్లి, కొండకిందపల్లి, పల్లెన్నగారిపల్లి, ముక్తాపురం, వెంకటంపల్లి, పులేటిపల్లి గ్రామాల్లో హిందూపురం ఎంపి అభ్యర్థిని బోయ శాంతమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సభల్లో తోపుదుర్తి మాట్లాడుతూ... చంద్రబాబు హయాంలో దోపిడీ జరిగిందని...ప్రజాధనాన్ని ఆయన కొల్లగొడితే జగనన్న పేదలకు పంచిపెట్టాడన్నారు. జగన్ సీఎంగా ఉంటేనే బడుగు, బలహీన, దళిత, గిరిజనులు, ముస్లిం మైనార్టిలకు తోడు ఉంటాడన్నారు. పరిటాల హయాంలో రామగిరి బంగారు గనులు మూసేయించారన్న ఆయన గనులు కూడా త్వరలో తెరిపించి దాదాపు 3 వేలమందికి అక్కడ ఉపాధి కల్పిస్తామన్నారు. రామగిరిలో 300 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ తీసుకొచ్చామని... వెయ్యిమందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. మేము వస్తే దేవరకొండ రిజర్వాయర్ పూర్తి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

నేనుమీలో ఒకడిని..ఆశీర్వదించండి

వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల: నేను మీలో ఒకడిని ఆశీర్వదించండి శిం గనమల నియోజకవర్గం అభి వృద్ధే ధ్యేయంగా పనిచేస్తా' అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండలం, ఓబుళాపురం, దండువారిపల్లి, ఏదావులపర్తి, దయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామాలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైసీపీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. చంద్రబాబు నాయుడు అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టి కూటమితో జతకట్టి వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దన్నారు. జగనన్నని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సంక్షేమం, అభివృద్ధి పూర్తి స్థాయిలో కొనసాగు తాయన్నారు. తనను, ఎంపీ అభ్యర్థి అయిన శంకర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు.

నేడు సీపీఐ అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ నామినేషన్



విశాలాంధ్ర అనంతపురం వైద్యం .. మంగళవారం ఉదయం 9గంటలకు అనంతపురంలో కృష్ణ కళామందిర్ నుండి టవర్ క్లాక్ సుభాష్ రోడ్ సప్తగిరి సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ సిపిఎం ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ ఎమ్మెల్యే అనంత అర్బన్ అభ్యర్థి కామ్రేడ్ జాఫర్ నామినేషన్ వేయనున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నామినేషన్ సందర్భంగా ర్యాలీలో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి శైలజనాథ్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్, ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ హాజరవుతారు. సీపీఐ కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గుంతకల్లులో గుమ్మనూరు జయరాం నామినేషన్

ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇస్తా .. గుమ్మనూరు జయరాం..

ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డికి నామినేషన్ అందజేత

విశాలాంధ్ర-పామిడి : గుంతకల్ పట్టణంలో జోరుగా భారీ జనసంద్రోహం మధ్య ర్యాలీగా కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం నాలుగో రోజు సోమవారం గుంతకల్లు పట్టణంలోని మస్తాన్ వలి దర్గాలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ జనసంద్రోహం మధ్య కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి నామినేషన్ను సమర్పించారు. నామినేషన్ అనంతరం విలేకరులతో మాట్లాడారు. భారీగా ప్రజలు తరలివచ్చి సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ప్రజల రాకతో ప్రజాదరణ నాకు లభించిందని నన్ను గెలిపించేది తధ్యమని అన్నారు. ఇంత ఆదరణ చూసి మిగతా పార్టీలకు దడ పుట్టిందన్నారు. నేను గెలిచేది మూడు మండలాల ప్రజలే ఓటు ద్వారా చెబుతారని అన్నారు. నియోజవర్గంలో ఉన్నటువంటి సమస్యలు నేరుగా తెలుసుకున్నానని ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతులకు త్రాగునీటి సమస్యలు నియోజవర్గంలో తీరుస్తానని అన్నారు. అనంతరం గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు రైతుల మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. నామినేషన్ ర్యాలీలో గుమ్మనూరు సీనప్ప, గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు జయరాం కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్ కృష్ణారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్,టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, టీడీపీ నాయకులు కేసిహరి, పత్తి హిమబిందు, కౌన్సిలర్లు ఉడదాల ప్రభాకర్, వై.సుధాకర్, భాస్కర్, బి.ఎస్ శ్రీధర్, ఎనుముల ఓబులేసు పాల్గొన్నారు.

గెలిపించండి.. అభివృద్ధికి కృషి చేస్తా

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : తనను ఉరవకొండ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తానని గడిచిన ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఉరవకొండ నియోజకవర్గాన్ని గతంలో ఎన్నూడు లేని విధంగా ఎంతో అభివృద్ధి చేశామని రూ.2.500 కోట్లతో సంక్షేమ పథకాల ద్వారా, మరో వెయ్యి కోట్లు అభివృద్ధి పనుల ద్వారా చేపట్టామని నియోజకవర్గానికి 3,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. సోమవారం ఉరవకొండలో తన నామినేషన్‌ను అట్టహాసంగా దాఖలు చేశారు. వేలాదిగా జనం తరలివచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జేసీ కేతన్ గార్గ్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. కవితా హెూటల్ సర్కిల్ వద్ద మాట్లాడుతూ 20 ఏళ్ల పాటు ఎమ్మెల్యే, నాలుగేళ్ళు ఎమ్మెల్సీగా పనిచేసిన కేశవ్ ఉరవకొండ నియోజకవర్గ సమస్యలు గురించి ఒక్కరోజు పట్టించుకోలేదని రిగ్గింగ్, దొంగ ఓట్లతో గెలిచే ప్రయత్నం చేశాడన్నారు. గెలిచిన తర్వాత హైదరాబాద్, విజయవాడకే పరిమితం అయ్యారని విమర్శిం చారు. ఐదేళ్లలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలు ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. మే13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీగా శంకర్నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

శింగనమలలో నలుగురు అభ్యర్థుల నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-శింగనమల: నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు, మన్నె పాకుల చిన్న పెద్దన్న వైసీపీ తరపున, డి.రామాంజనేయులు ఇండిపెండెంట్ అభ్యర్థిగా, మన్నే పాకుల మాధవ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, ముచ్చుకోట ఆనంద్ కుమార్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ లు దాఖలు చేశారని, శింగనమల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను,శింగనమల మండల తహసిల్దార్ శోభన్ బాబులు తెలిపారు.

ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ల దాఖలు

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసేందుకు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. సోమవారం బహుజన సమాజ్ పార్టీకి సంబంధించి అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట గ్రామానికి చెందిన ఎం.అంజయ్య, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కనగానపల్లి మండలం రాంపురంకు చెందిన ప్రొఫెసర్ సాకే రాజేష్ కుమార్, ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఈ. రవివర్మ నామినేషన్లు దాఖలు చేశారని

మాజీ మంత్రి శైలజనాథ్ జోరు ప్రచారం

విశాలాంధ్ర-శింగనమల : శివపురం, బండమీద పల్లి, చక్రాయపేట, పోతురాజు కాలవ, పెరవలి, పెద్ద జలాల్పురం, జూలకాలువ, కొరివిపల్లి అలంకరాయుని పేట, ఉల్లికల్లు, ఉల్లి కంటిపల్లి , గ్రామాలలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ శైలజానాథ్, ప్రచారం నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటువేసి వేయించి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని మండల ప్రజల్ని కోరారు, శివపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 10 కుటుంబాలు చేరారు, కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాపరెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రామ్ చరణ్ యాదవ్, బుక్కరాయసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మారిసెట్టి సురేష్, నార్పల కన్వీనర్ రామాంజనేయులు, పుట్లూరు కన్వీనర్ ఓబుల్ రెడ్డి నారా స్వామి వడ్డే, శింగనమల యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆది పాల్గొన్నారు.

ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సాధారణ ఎన్నికలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల సన్నద్ధత, పోస్టల్ బ్యాలెట్, తదితర అంశాలపై నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఎఫ్ఓ వినీత్ కుమార్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులంతా అప్పగించిన బాధ్యతలపై పూర్తి అవగాహనతో పని చేయాలన్నారు. ఏవైనా ఫిర్యాదులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని చెప్పిన గంటలోపు పని పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల కనీస సౌకర్యాలను కల్పించాలని, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు లిఖిత పూర్వకంగా అడిగితే వారికి కావాల్సిన డేటా ఇవ్వాలన్నారు. రిటర్నింగ్ అధికారులు టీంలతో ఎప్పటికప్పుడు మానిటర్ చేసుకుని పని చేయించాలని, వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని అవసరమైన వివరాలను వెంటనే తెప్పించుకోవాలన్నారు. త్వరలో సాధారణ పరిశీలకులు జిల్లాకు రానున్నారన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే అత్యవసర సేవలు అందించే 33 శాఖలకు సంబంధించిన అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఉపయో గించుకోవాలని, 100 శాతం పూర్తిగా అధికారులంతా పోస్టల్ బ్యాలెట్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు ముందుకు రావాలని కోరారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జంగలేదని ఉరవకొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్‌అన్నారు. సోమవారం విడపనకల్లు మండలంలో పొలికి, పెంచలపాడు, ఎస్ తిమ్మాపురం, గడేకల్లు, కడదర బెంచి, డోనేకల్లు గ్రామాల్లో రోడ్ షో ద్వారా విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

టీడీపీతోనే సంక్షేమం.. అభివృద్ధి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని 1వ వార్డు, రెండవ వార్డు, అంకాలమ్మ వీధి, మసీదు వీధి, కోట వీధి, వెంగమా నాయుడు కాలనీలలో తెలుగు దేశం సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ,మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీకి ఓటు వేస్తే అభివృద్ధి శూన్యమని, టిడిపి అధికారంలో ఉన్నప్పుడు సిసి రోడ్లు, పారిశుద్ధ్యం, రక్షిత మంచినీరు గండికోట నుండి యాడికి కీ డైరెక్ట్‌గా మంచినీటి సరఫరా చేసామని, దేవస్థాన ప్రాంగణం ఆలయ అభివృద్ధి పనులు చేశామని, పంచాయతీకి ఆదాయ మార్గాలు వచ్చే విధంగా చేశామని తెలుగుదేశం సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి ఓటర్లకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పది ఫలితాలలో అనంత 24వ ర్యాంక్

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా 24వ స్థానంలో కైవసం చేసుకుంది . గత ఏడాది కంటే ఈ సంవత్సరం 14 శాతం.ఉత్తీర్ణత శాతం పెరిగినది. జిల్లా మొత్తం 30893 మందికి 25003 మంది పాసయ్యారు. 80.93 ఉత్తీర్ణత. బాలురు 15876 మందికిగాను 12237 మంది, బాలికలు మందికిగాను 1517మంది 12766 ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో 599 నుండి 500 వరకు బాలికలు అత్యధిక మంది కైవసం చేసుకుని తమదైన ప్రతిభను చాటారు. సప్లమెంటరీ పరీక్షలు మే 23 నుండి జూన్ 3 వరకు పరీక్షలు జరగనున్నాయి.

ఉరవకొండ మండల ప్రభుత్వ పాఠశాలలో 66.6 శాతం..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలల్లో 987 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలుకు హాజరు కాగా వీరిలో 657 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప తెలిపారు. 66.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఏపీ రెసిడెన్షియల్ కొనకొండ్ల బాలుర పాఠశాలలో సాకే వంశీ 577 మార్కులు, ఎంసీ మాన్విత్ కుమార్ రెడ్డి 575, మిడుతుల దిలీప్ 571 మార్కులను సాధించారని తెలిపారు. ఉరవకొండ బాలికల గురుకుల పాఠశాలలో ఎం జీడిక 559 మార్కులు మాన్విత 547, ఎం ఎలీజా 533 మార్కులు సాధించారని తెలిపారు.

బాల మేధావి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సోమవారం ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మొత్తం 21 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 21 మంది ప్రథమ శ్రేణులు ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. 100 శాతం ఉత్తీర్ణతతో బాల మేధావి మండలంలోని మొదటి స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. దేవరింటి సాత్విక్ 584 మార్కులతో మండలంలోని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: విద్యార్థులు పదోతరగతి వార్షికోత్సవ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించారు. కస్తూర్బా స్కూల్లో 39 మంది విద్యార్థులుగా మూడు శాతం

పదిలో మెరిసిన ఆణిముత్యాలు

పాసయ్యారు ఏపీ మోడల్ స్కూల్లో 76 మంది విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు, బాబా షహరాబ్ 576, టి.చందనప్రియ 574, చైత్ర 572 మార్కులు సాధించారు. కేజీబీవీలో బి.మహేశ్వరి 503, గౌతమి 502, హిందూమతి 502 మార్కులు, బి.లావణ్య 497 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. హంపాపురం ఉన్నత పాఠశాలలో 41 మంది విద్యార్థులకు 38 మంది పాసై 85 శాతం భానుమతి 464, నితిన్ 456 మార్కులు సాధించారు.

పద్మవాణి స్కూల్ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ ...

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మ వాణి హై స్కూల్ విద్యార్థిని నాదెండ్ల గంగ 596/600కు మార్కులు సాధించి అనంతపురం జిల్లా టాప్ ర్యాంకుల్లో నిలిచిందని పద్మ వాణి స్కూల్ కరస్పాండెంట్ నాగ వీరయ్య చెప్పారు. బుక్కాపురం గ్రామానికి చెందిన శంకర్ నాయుడు అనే రైతు కుటుంబానికి చెందిన విద్యార్థిని నాదెండ్ల గంగ ఉత్తమ ఫలితాలు సాధించడం పాఠశాలకు గర్వకారణంఅన్నారు.

జిల్లా మూడో స్థానంలో కేజీబీవీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: పదో తరగతి ఫలితల్లో బొమ్మనహాల్ మండలం 74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణలయ్యారని ఎంఈఓలు మల్లికార్జున, వీరన్నలు తెలిపారు. మండల వ్యాప్తంగా 757 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 559 మంది ఉత్తీర్ణతయాలని భవిష్య అనే విద్యార్థిని 582 మార్కులు సాధించి మండల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రామలోహిత 578 మార్కులతో రెండస్థానం, బొమ్మనహాల్ కేజీబీవీ జిల్లాలో మూడో స్థానంలో ఉత్తీర్ణత శాతం సాధించిందని ఎస్ఓ కమలమ్మ తెలిపారు

594 మార్కులు సాధించిన సాయి శృతి

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: అనంతపురం పట్టణంలోని కొవ్వూరు నగర్ విశ్వభారతి పాఠశాల విద్యార్థి ఆమిద్యాల సాయి శృతి 594 మార్కులను సాధించి విజేతగా నిలచినది. జెడ్పీ ఉన్నత పాఠశాల కందుకూరు పాఠశాలలో 85.71 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పి సాయి ప్రసాద్, ఉపాధ్యాయులు ఎం.మల్లికార్జున రెడ్డి, హరిప్రసాదు తెలిపారు.పాఠశాలలో 35 మంది విద్యార్థులకు 30 మంది ఉత్తీర్ణత సాధించారనీ,అఖిల 531, పూజ శ్రీ 508, ప్రేమ్ చంద్ 500, మార్కులతో పాఠశాలలో ఉన్నత స్థానంలో నిలిచారు.

విజన్ విద్యార్థుల విజయ కేతనం...

విశాలాంధ్ర-యాడికి: స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను కొనసా గించారు.జె.పవన్ కుమార్ 587 మార్కులతో స్కూల్ టాపర్, సి.హేమలత 581 మార్కులు, బి.లహరి 576 మార్కులు, టి.కీర్తన 570 మార్కులు, టి.శరణ్య 565 మార్కులు, యస్.మెహరున్ 564 మార్కులు, బి.నవ్య 557 మార్కులు, వై.జగదీశ్వర 557 మార్కులు,పి.ముని 557 మార్కులు, యస్.సాయి శ్రీ 553 మార్కులు, డి. హేమ సత్య 551 మార్కులు,టి మాధురి 551 మార్కులు, కె.వర్షిణి 550 మార్కులు,యన్. జనని 543 మార్కులు, యన్.చందు 537 మార్కులు,పి.జ్యోతిర్మయి 535 మార్కులు, జె.రాజ రాజేశ్వరి 534 మార్కులు, జి. లింగం కల్యాణి 525 మార్కులు, వి.తారక 525 మార్కులు, యం. అమృత 524 మార్కులు, యస్.పైజున్నిసా 522 మార్కులు,యం.మౌనిక 520 మార్కులు, పి.అక్షయ్ సాయి 516 మార్కులు, యం.అభినయ్ శ్రీ 515 మార్కులు, కె.లహరి 502 మార్కులు సాధించి విజన్ విద్యా సంస్థల కీర్తిని ఇనుమడింప జేశారు.విజన్ హైస్కూల్ నందు మొత్తం 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 58 మంది పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 12 మంది విద్యార్థులు 550 మార్కులుకి పైగా, 25 మంది విద్యార్థులు 500 మార్కులు కి పైగా సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా నిజాయితీ ఫలితాలను సాధించిన విజన్ విద్యార్థులను కరస్పాండెంట్ విశ్వనాథ్ మరియు అమర్,శేఖర్,శ్రీనివాస్,కోటి,దాదా ఉపాధ్యాయ బృందం మెమోంటో లను అందజేసి అభినందించారు.తమ పిల్లల ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, ఏప్రిల్ 2024

నామినేషన్ వేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి సూర్యనారాయణ

నామినేషన్ అందజేస్తున్న సూర్యనారాయణ...

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలోని నామినేషన్ కేంద్రంలో నాల్గవ రోజు సోమవారం ధర్మవరం పట్టణానికి చెందిన జే.సూర్యనారాయణ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశారు. రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివ రామిరెడ్డికి అందజేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నామినేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో నామినేషన్ స్వీకరించే బడదని తెలిపారు. నామినేషన్లు వేసేవారు నాలుగు సెట్లు వేయ వచ్చునని తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో నామి నేషన్ల అభ్యర్థులకు హెల్ప్ అండ్ డిస్క్ అనే సహాయక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామని, నామినేషన్ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 26న నామినేషన్ పరిశీలన, 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు.

బీఎస్పీ పార్టీ తరపున నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎస్పీ పార్టీ నుంచి మునియప్ప గారి ఆదినారాయణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ కు అందజేశారు. ఆయనతో పాటుగా మద్దతుదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూధన్ రెడ్డి

విశాలాంధ్ర-అమడగూరు : గత ప్రభుత్వాలు సంక్షేమం చేసింది, అభివృద్ధి చేసింది తామేనని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు నిరంతరం చెబుతుంటారని, అభి వృద్ధి అంటే రహదారులు, ప్రభుత్వ భవనాలు నిర్మిం చడమేనా అని పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూధన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సోమవారం ఆయన అమడగూరు మండలం లోని ఏ.కొత్తపల్లి, పుట్లవాండ్లపల్లి, పేరంవాండ్ల పల్లి, పొట్టా నారాయణరెడ్డి పల్లి అమడగూరుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఎ.కొత్తపల్లిలో మహి ళలు హారతి పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనతో పాటు నియోజక వర్గం అభివృద్ధి బాటలో పయణిస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే వైకాపా, టీడీపీ చెప్పేవి కాదని అభివృద్ధి అంటే పేదలకు సొంతింటి కల నెరవేర్చడం యువతకు ఉపాధి కల్పించడం అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఏదైనా విపత్తులు కారణంగా పంటలు కోల్పోతే వారికి నష్ట పరిహారం వెనువెంటనే కల్పించడం కార్యక్ర మాలు కాంగ్రెస్ చేపడుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపా ధి లేక చాలా మంది నైరాశ్యంలో కృంగిపోతున్నా రన్నారు. పదేళ్లుగా నియోజక వర్గంలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదన్నారు. మాటల గారడీ ప్రదర్శించే శ్రీధర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డిలు మనకొద్దు అన్నారు. డబ్బుతో ఓట్లు కొనాలనుకునే ఇలాంటి పార్టీలకు తగిన బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైకాపా, టీడీపీ పనిఅయిందని ప్రజలు ఇరుపార్టీల అభ్యర్థులను తిరస్కరించారని అన్నారు. దీనిని గుర్తించే పల్లె రఘునాథ్‌రెడ్డి తన కోడలుకు టికెట్ ఇప్పించుకున్నారాన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు తాగునీరు, వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేని అసమర్థ నాయ కులను సాగనంపడానికి సమయం దగ్గరకు వచ్చిందన్నారు. గురు శిష్యులు ఇద్దరూ నియోజకవర్గం వ్యాప్తంగా భూ కబ్జాలు, అక్రమంగా వేల కోట్లు ఆస్తులు పెంచుకుం టున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి,నల్లమాడ కన్వీ నర్లు గంగాధర్, గౌస్ బాషా, లక్ష్మి నారాయణ, బాబు, రెడ్డప్ప నాయుడు, శివారెడ్డి, మోహన్, సీపీఎం జిల్లా కార్య దర్శి ఈ.ఎస్.వెంకటేష్, సిద్ధూ, ఆల రామాంజ నేయులు, ఆదినారాయణ, వాసుదేవరెడ్డి, సంతోష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, శ్రీధర్‌రెడ్డి రంగరాజు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విజయ దుందుభి

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పురపాలక సంఘం పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్, పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులతో విజయదుంది మోగించాయని ఎంఈఓ లు గోపాల్ నాయక్, రాజేశ్వరిదేవి పేర్కొన్నారు. సోమవారం మాట్లాడుతూ మొత్తం 21 పాఠశాలలో అధిక మార్కులు వచ్చాయని, పట్టణంలోని బిఎస్సార్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాలలో సాగర్ అనే విద్యార్థికి 593/600 మార్కులు, పాఠశాల 98.68 ఉత్తీర్ణతా శాతం రావడం జరిగిందన్నారు. ఎంజెపి రెసిడెన్షియల్ స్కూల్‌లో 96.74 శాతం, కేజీబీవీ పాఠశాలలో 94.87 శాతం వచ్చిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 9 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్‌లో వై.నిత్యశ్రీ 594/600 మార్కులు కైవసం చేసుకుందన్నారు. ప్రియదర్శిని పాఠశాలలో ఎస్.దీక్షిత 594 మార్కులు సాధించిందన్నారు. ధర్మవరం మండలం గ్రేడ్ 42 పాఠశాలలకు గాను 87.6 శాతం సాధించిందన్నారు.

బీఎస్సార్ పాఠశాల విద్యార్థుల సత్తా..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సంజయ్ నగర్లో గల బీఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటారని హెడ్మా స్టర్ ఉమాపతి తెలిపారు. సోమవారం మాట్లా డుతూ తమ పాఠశాలలో 212మంది పరీక్షలు రాయగా 175 మంది ఉత్తీర్ణతతో 3.39 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఇందులో కే.హరిణి 590/600 మార్కులు, ఎస్. మధురిమ 590 మార్కులు, డి.స్పందన 587 మార్కులు, కే. కుందన 586 మార్కులతో ప్రతిభ కనబరిచారని తెలిపారు. హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు హర్షం వ్యక్తం చేశారు.

బిఎస్సార్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సంజయ్ నగర్లో గల బిఎస్సార్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సమర శంఖం మ్రోగించడం జరిగిందని హెడ్మాస్టర్ రాం ప్రసాద్ తెలిపారు. తమ పాఠశాలలో 223 మంది పరీక్షలు రాయగా అందులో 189 మంది ఉత్తీర్ణులు కావడంతో 85 శాతం నమోదైందన్నారు. జి.సాగర్ అనే విద్యార్థి 593/600 మార్కులు, దుర్గ సాయిచరణ్ 591 మార్కు లు, సి.తులసి కార్తీక్ 589 మార్కులతో ప్రతిభ కనపరచడం జరిగిం దన్నారు. 500 మార్కులు పైగా 64 మంది విద్యార్థులు కైవసం చేసు కోవడం జరిగిందన్నారు. హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బోధనేతర బృందం విద్యార్థులు టపాసులు పేల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

యశోద పాఠశాల విద్యార్థుల రాణింపు

విశాలాంధ్ర-ధర్మవరం : 2023-24 సంవత్సరపు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక యశోద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ తెలిపారు. పాఠశాలలో తల్లిదండ్రులను, విద్యార్థులను ఆహ్వా నించి విజయోత్సవ సభను నిర్వహించారు. 129 మందిలో 580 మార్కులకు పైగా 9మంది 540కుపైగా 51 మంది విద్యార్థులు అత్యు న్నత మార్కులు సాధించారని, తమ పాఠశాలలో మొత్తం 129 మంది పరీక్షలు రాయగా 128 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందని, 99.22 శాతం నమోదయ్యారని, అనంతరం ప్రతిభ గణపరిచిన విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ కూడా పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్, ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్ టు కేతిరెడ్డి కాలనీ వద్ద గుర్తుతెలియని మగ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని హిందూపురం రైల్వే జీఆర్‌పి పోలీసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుని వద్ద గుర్తించేందుకు ఎటువంటి ఆనవాళ్లు లేవని, మృతుడు దృఢమైన శరీరం, అయిదు అడుగుల ఎత్తు, ఎరుపు రంగు శరీరము, సుమారు వయస్సు 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. నలుపు రంగు రౌండు నెక్ బనియన్ ఆరెంజ్ కలర్ డ్రాయర్ గ్రీన్ కలర్ షర్టు వేసుకొని ఉన్నాడని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి తెలిసిన వారు హిందూపురం రైల్వే జీఆర్‌పీ పోలీస్ నెంబర్ 9441238182 గానీ 9440627641 గానీ తెలపాలని వారు కోరారు.

నేడు పౌర్ణమి గరుడసేవ...

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఈనెల 23వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి గరుడ సేవను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, పేర్కొన్నారు. గరుడసేవ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన ప్రకారం ఇక్కడ కూడా నిర్వహిస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గరుడ సేవకు దాతలుగా బండ్లపల్లి శోభ శ్రీ బండ్లపల్లి వెంకట జయ ప్రకాష్‌లు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు తర్వాత, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి వరకు ప్రత్యేక వాహనలో అలంకరించిన గరుడ వాహనంలో ఊరేగింపు కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని, పౌర్ణమి గరుడ సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

ఎల్ఆర్‌జీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-హిందూపురం : ఎల్.ఆర్.జీ. విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక ప్రతిభ కనబరిచారు. 143 మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా, 142 మంది ఉత్తీర్ణులైనారు. దీక్షిత అను విద్యార్థిని 593 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాలసుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఏవో. సంజీవరెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

91.34 శాతం ఉత్తీర్ణత...

విశాలాంధ్ర-కొత్తచెరువు : ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 91.34 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ జయ చంద్ర తెలిపారు. మండల వ్యాప్తంగా 439 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 401 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన గుణశేఖర్, 593 మార్కులతో మండల టాపరుగా నిలిచారు. చనరాశిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన సరిత, 591 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.

గోరంట్ల విద్యార్థికి జిల్లాస్థాయి మొదటి ర్యాంకు

-596 మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థి డి.యువ కిషోర్ రెడ్డి

విశాలాంధ్ర-గోరంట్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గోరంట్ల పట్టణానికి చెందిన డి.శ్రీనివాస్ రెడ్డి, త్రివేణిల దంపతుల కుమారుడు డి.యువ కిషోర్‌రెడ్డి 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో టాపర్‌గా నిలచినట్లు గోరంట్ల శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మీడియాకు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ఈ ఒక్కేశ్వర్ రెడ్డి 10 పరీక్ష ఫలితాల్లో టాపర్‌గా నిలవడం కళాశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. తెలిపారు. యువ కిషోర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

గ్లోబల్ జన్ విద్యార్థుల రాణింపు ..

శాంతన్ (591) లహరి(586) దివ్యభాయ్(562)

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల విద్యార్థులు పది ఫలి తాలలో సత్తాచాటారు. గ్లోబల్ జన్ పాఠశాలలో 100 శాతం విద్యార్థులు పాస్ కాగా విద్యార్థి శాంతన్ 591 మార్కులు సాధించాడు. సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియంలో 100 శాతం పాస్ కాగా లహరి 585 మార్కులు సాధించింది. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 65 శాతం దివ్యభాయ్ 562 మార్కులు సాధించారు. గుట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70 శాతం పాస్ కాగా నరేష్ 568 మార్కులు సాధించాడు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 54 శాతం పాస్ కాగా పవన్ కుమార్ 563 మార్కులు సాధించాడు. ప్రభుత్వ సెంట్రల్ స్కూల్‌లో 45 శాతం హేమంత్ 499 మార్కులు సాధించాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 86 శాతం పాస్ కాగా జగదీష్ 555 మార్కులు సాధించాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపురంలో 82 శాతం పాస్ కాగా శ్రీరామ్ చరణ్ 497 మార్కుల సాధించాడు. శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాబా ఫక్రుద్దీన్ 588 మార్కులు హాసిన్ 588 మార్కులతో పాసయ్యారు.

మండల టాపర్ గూటిబైలు హైస్కూల్

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట: గూటిబైలు పాఠశాల మొదటి రెండు స్థానాలు సాధించగా, మూడో స్థానంలో జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థికి దక్కింది. లిఖిత్ రాయల్ 576 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, హేమలత 574 మార్కులను సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అజయ్ కుమార్ 565 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు.

పది పరీక్షల్లో మెరిసిన విద్యార్థులు

వివేకానంద విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల టెన్త్ విద్యార్థులు మూడు శాతం ఉత్తీర్ణత సాధించి, విజయకేతనం ఎగర వేశారు. 68 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా మొత్తం 68 మంది కూడా ఉత్తీర్ణత సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. పాఠశాలలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి హేమలత టాపర్‌గా నిలిచిందన్నారు. రెండవ స్థానంలో 600/592 మార్కులు కే.వసంత్,మూడవ స్థానంలో 600/589 డి.ఏ గౌతమి నిలిచిందన్నారు, 580 మార్కులకు పైన 12 మంది, 550 మార్కులకు పైగా 36 మంది, 500మార్కులకు పైగా 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

వశిష్ట స్కూల్ ప్రభంజనం

విశాలాంధ్ర:-ఓడి చెరువు: మండల కేంద్రంలోని వశిష్ట పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుభి మోగించారు .పరీక్ష రాసిన మొత్తం విద్యార్థులు 67 మందికి 67 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. కె. మౌనిష 589 మార్కులతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. 550 మార్కుల పైన 22 మంది విద్యార్థిని, విద్యార్థులు సాధించారు.

అగళి మండల టాపర్‌గా పి.దర్శన్

విశాలాంధ్ర-అగళి : పదవ తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాలలో చదువుతున్న మధుడి గ్రామానికి చెందిన పుట్టరాజు ప్రమీళ ల కుమారుడు పి. దర్శన్ 564/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కమిటీ చైర్మన్ హసీనా, షావల్లి కుమార్తె గౌసియా 562/600 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానం, ఆదర్శ పాఠశాలలో చదువుతున్న అగళి గ్రామానికి చెందిన షణ్ముఖ కుమార్ కుమార్తె మమత 561/600 మార్కుల సాధించి అగళి మండలం తృతీయ టాపర్‌గా నిలిచింది.

సత్తా చాటిన కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల

విశాలాంధ్ర-పరిగి: కొడిగెనహళ్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలుర ప్రతిభా పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి.మురళీధర బాబు తెలిపారు. పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం 89 మంది పబ్లిక్ పరీక్షలకు హాజరయి 100 శాతం ఫలితాలు సాధించడమే గాక పాఠశాల విద్యార్థి మహేష్ బాబు 596/600 మార్కులతో రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం గురుకుల పాఠశాలల్లో రెండో స్థానం, బాలుర విభాగంలో మొదటి స్థానాన్ని సాధించడంతో పాటు యశ్వంత్ 593/600, మంజునాథ్ 590/600 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభా చూపారన్నారు.

జిల్లా వ్యాప్తంగా 84.46 శాతం ఉత్తీర్ణత : డీఈఓ

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలో శ్రీ సత్యసాయి జిల్లా 20వ స్థానంలో నిలిచినట్లు. డీఈఓ మీనాక్షి తెలిపారు జిల్లావ్యాప్తంగా బాలురు బాలికలు కలిసి 21,809 మంది పరీక్షలు రాయగా 18,419 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 84.46 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గత ఏడాది కంటే గణనీయంగా పెరిగిందన్నారు. ఇందులో ఫెయిల్ అయిన విద్యార్థులకు త్వరలో సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ప్రథమ స్థానంలో నిలిచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల...

విశాలాంధ్ర-అమడగూరు : అమడగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 590 మార్కులతో ఎం.చందు మండల ప్రథమ స్థానంలో నిలిచాడ అని, పాఠశాలలో చాలామంది విద్యార్థిని, విద్యార్థులు ఐదు వందలకు పైగా మార్కులు సాధించారని, ఇంతటి ఘన విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ తెలిపారు. 51 మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు పాసయ్యారని ప్రథమ స్థానంలో నిలిచిన చందు,ఎం ఆశ 580 ఏ రితిక 569 కే ఇందు 545 సోహేల్ ఖాన్ 527 శృతి 527 అర్జున్ రెడ్డి 512 రమ్య 508, 2023 24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షాలలో ప్రభంజనం సృష్టించారని తెలిపారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు,

విశాలాంధ్ర-పరిగి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో పరిగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతతో తమ సత్తా చాటినాయి. వివరాల్లోకెళితే మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో 89 మంది పరీక్షకు హాజరు కాగా 89 మంది ఉత్తీర్ణత సాధించినారు. అదేవిధంగా ప్రభుత్వం అందుల పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల, తదితర పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల కొడిగెనహళ్లి విద్యార్థి మహేష్ బాబు రాష్ట్రస్థాయిలో 596 మార్కులు సాధించడం గొప్ప విశేషం. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మార్కులు సాధించడం గొప్ప విశేషం అన్నారు.

వైసీపీలోకి 50 కుటుంబాల చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉషశ్రీ చరణ్ రెడ్డి

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ నియఓ గోరంట్ల మండలం కొండాపురం గ్రామపంచాయతీ లో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో రాంపురం, కాంగారెడ్డిపల్లి, గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని గోరంట్ల పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామపంచాయతీ వైసీపీ నాయకులు మండల వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇప్పుడు మాటిస్తారు.. మేనిఫెస్టో డిలీట్ చేస్తారు

- టీడీపీ నాయకుల మోసాలను నమ్మొద్దు
- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్ర ప్రజలను అమాయకులను చేస్తూ మేమేం చెప్పినా నమ్మేస్తారనే భ్రమలో ఉన్న చంద్రబాబు వారి కూటమి సభ్యులకు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓటమి తప్పదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని జోగన్నపేట, బొమ్మిరెడ్డిపల్లి, చిన్నఎల్లంపల్లి, రత్నాలపల్లి, చెవిటివారిపల్లి, తిరుమల దేవరపల్లి, మద్దిమడుగు, కే.పూలకుంట గ్రామ పంచా యతీలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి హాజరైన ఆయనకు మహిళలు హారతులు పట్టగా గ్రామస్తులు గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నె ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్ని అబద్ధాలు ఆడైనా అధికారం చేపట్టాలనే దురుద్దేశం కలిగిన కూటమి సభ్యులు రాష్ట్ర బడ్జెట్ కనీస అంచనా వేయకుండా అమలు చేయలేని హామీలు ఇస్తూ మోసం చెయ్యడానికి వస్తున్నారని తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి ఇప్పుడు గాలిమాటలు చెప్తాం తర్వాత మేనిఫెస్టోని వెబ్‌సైట్ నుంచి డిలీట్ చేస్తామనే ఆలోచన కలిగిన ప్రతిపక్ష నాయకులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భత్తల వెంకటరమణ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించండి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సోమవారం స్థానిక తాహసిల్దార్ అంజనా దేవికి సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. బాలస్వామి మాట్లాడుతూ సర్వే నెంబర్ 700 నిరుపేదలు గుడిసెలు ఏర్పాటు చేసుకొని అక్కడే జీవనం కొనసాగిస్తున్నామని ఆ స్థలాలను ప్రభుత్వం పేదలకు కేటాయించాలని పేర్కొన్నారు. 15 సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించాలని స్థానిక రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగామని ఇప్పటికైనా స్థలాలను పేదలకు కేటాయించాలని తెలియజేశారు. కార్యక్రమంలో దుర్గాదేవి, వెంకటేశు, నరసమ్మ, అంజనమ్మ, సునీత, నూర్జహాన్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలో సోమవారం కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఇంటింటా ప్రచారంలో పాల్గొని సైకిల్ గుర్తుకు ఓటు వేయా లని ప్రజలను కోరారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ యశోద, సుబ్బారెడ్డి, లావణ్య గౌడ్, మాజీ ఎంపీపీ బాలు, సయ్యద్ బాషా, మీసాల మురళి, వెంకట రాముడు సతీష్ రాయల్ పాల్గొన్నారు.

వడ్డెర్లకు అన్ని విధాలుగా అండగా ఉన్న పార్టీ టీడీపీ

పెనుకొండ టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-గోరంట్ల: మండల కేంద్రంలోని ఎస్ ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప, రాష్ట్ర కార్యదర్శి, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవేళ్ళ మురళి, రాష్ట్ర వడ్డెర సాధికారికత కన్వీనర్ వడ్డే వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించిన సవితమ్మ మాట్లాడుతూ వడ్డెర్ల పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని వడ్డెరలను అన్నివిధాలుగా ఆదుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీదేనని సవితమ్మ అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో వడ్డెరలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని సవితమ్మ అన్నారు. అదేవిధంగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని , అధికారంలోకి రాగానే వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా ఎస్టీ జాబితాలో చేయడానికి తెలుగుదేశం పార్టీ దానికి కట్టుబడి ఉందని సవితమ్మ అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గోరంట్ల మండల కేంద్రంలో వడ్డెరల కమ్యూనిటీ భవన్ కూడా నిర్మిస్తానని తెలియజేసిన సవితమ్మ కావున వడ్డెరలందరూ ఐకమత్యంతో వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను ఎంపీ అభ్యర్థి గా బీకే. పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలని సవితమ్మ కోరారు, ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో గోరంట్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్ వడ్డెర సాధికార సమితి జిల్లా కన్వీనర్ వల్లపు రవీంద్ర, మాజీ సర్పంచులు నిడిమామిడిప్ప, బాలకృష్ణ, రవి మోహన్, వడ్డెర సంఘం నాయకులు సి ఫారం నారాయణ, వేముల గోవిందరాజులు, వెంకటగిరి పాలెం శ్రీనివాసులు, మరో పల్లి నాగప్ప, పరిగి హనుమయ్య, చౌడప్ప, సోమందేపల్లి సురేష్, మోహన్, శివప్ప, కమ్మల వాండ్లపల్లి నాగేంద్ర, శిరగవాండ్లపల్లి రామాంజి, గాలి శ్రీనివాసులు, ముని కుమార్, రఘునాథ్, అమర్నాథ్, బూదిలివాండ్లపల్లి బాలకృష్ణ, రంగయ్య, వెంకటరమణ పల్లి సోమశేఖర్, కొండ్రెడ్డిపల్లి నాగప్ప, సానిపల్లి శ్రీనివాసులు, గుట్టూరు ఎల్లప్ప, రాజు, సి ఫారం ఆదినారాయణ, చంద్ర, కొండంపల్లి రాజేష్, శెట్టిపల్లి ఆది, వెంకటేష్, పత్తికుంటపల్లి శ్రీరాములు, రాజా, తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి స్టేట్ మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర, పెనుకొండ నియోజకవర్గ వడ్డెర సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 23, ఏప్రిల్ 2024

సంగమేశ్వరుని ఆలయంలో వైసీపీ అభ్యర్థి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని సంగమే శ్వరుని దేవాలయంలో సోమవారం ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి సమావేశం కు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉరవకొండకు నామినేషన్ వేయడానికి బయలుదేరి వెళ్లారు. వీరితోపాటు కూడేరు మండలం నుండి భారీ సంఖ్యలో పలువాహనాలులో నామినేషన్ దాఖలు ప్రోగ్రాంనకు ఉరవ కొండకు కూడేరు మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు అభిమానులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. వీరి వెంట మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

భక్తుల పాలిట కొంగుబంగారం సంగమేశ్వర స్వామి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కర్ణాటక సరిహద్దులోని బొమ్మన హాల్ మండలంలోని సింగిపల్లి గ్రామ సమీపంలోని వేదవతి చిన్న పెద్ద హగరి నదుల కలయు కూడలిలో వెలసిన సంగమేశ్వర స్వామి ఆలయం ఉత్సవాలకు ముస్తాబయింది. పురాతన ఆలయాల్లో సంగమేశ్వర ఆలయం కూడా ఒకటి. చోళుల కాలంలో రెండు నదుల కలియు ఒడ్డున ఆలయమును నిర్మించడం వల్ల సంగమేశ్వర ఆలయం అని పేరు పెట్టాలని చరిత్రకారులు చెబుతున్నారు. సంఘమం అంటే కూడలి అని కూడలిలో ఈశ్వరుడు వెలిశాడని చరిత్ర కారులు చెబుతున్నారు. ఆలయ గోపురం ముందున్న బసవన్న విగ్రహం చోళ రాజుల పాలనకు అద్దం పడుతున్నది ప్రతి ఏటా కూడా హంపెయ్య పౌర్ణమి రోజు నుంచి ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొని ఉంది హంపెయ్య పౌర్ణమి రోజున కర్ణాటకలోని హంపి వీరు పాక్షి స్వామి తో పాటు ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లో 101 రథోత్సవ లు జరుగుతున్నాయి.

టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

విశాలాంధ్ర-రాప్తాడు: టిడిపి అధికారంలో ఉంటేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు. మండలంలోని చిన్మయ నగర్ లో సోమవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మాజీమంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రబాబును సీఎంగా చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బైటిన్ సురేంద్ర, పంపు ఇంద్ర, శేఖర్ గంగలకుంట రమణ, కేశవ, జయరాముడు, గేట్ సత్తి, శివ, సాకే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మక్బూల్‌కు మద్దతుగా కౌన్సిలర్‌ల ప్రచారం

విశాలాంధ్ర-కదిరి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కు మద్దతుగా ఆరవ వార్డులో కౌన్సిలర్ మోపూరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లతో వారు మాట్లాడుతూ సౌమ్యుడు, మంచి మనసున్న బి.ఎస్ మక్బూల్ కు కదిరి సీటును కేటాయించిన సీఎం జగనన్న ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. నిరుపేదలకు సంక్షేమం కావాలంటే కేవలం సీఎం జగనన్నతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి బిఎస్ మక్బూల్‌కు అవకాశం కల్పించాలని వార్డులోని ప్రజలను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న వైసీపీని బలపరిస్తే పేదలకు మరిత మేలు చేకూరు తుందన్నారు. మున్సిపల్ చైర్మన్ పరికి సాదిక్, వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పిచ్చిలి శంకర్, భాస్కర్ జిల్లా యస్సి సెల్, గంగాధర్ చెన్నూర్, రెడ్డి శేఖర్, మహబూబ్ బాష, దుర్గం బాబ్జాన్, కిరణ్ కుమార్, బాబా స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ సారధిని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ నందు సోమవారం 9వ వార్డు మారుతీ నగర్ నందు కౌన్సిలర్ అంజలి శ్రీరాములు ఆధ్వర్యంలో ఇంటింటా వైసిపి నాయకులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు అదేవిధంగా 10 వార్డు పరమేశ్వరపురం, శ్రీరాములయ్య కాలనీ, నందు కౌన్సిలర్ హారతి బాబు, ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, వైసిపి నాయకులు ప్రతి ఇంటింటా వెళ్లి సంక్షేమ సారధి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఆశీర్వధించాలని రాబోయే ఎన్నికలలో వైసీపీని బలపరచాలని పెనుకొండకు పోటీ చేస్తున్నటువంటి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్‌ని బలపరచడానికి అందరి సహకారం అవసరమన్నారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్లు సునీల్, జయశంకర్ రెడ్డి, కన్వీనర్ నరసింహులు, సుధాకర్ రెడ్డి,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర-రొద్దం: సత్య సాయి జిల్లా మండల పరిధి సాని పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ఎనిమిదవ తరగతి పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ తో పాటు మెడల్స్ జ్ఞాపిక యూనివర్శిట్లో స్నాతకోత్సవం జరిగినట్లు ఇవ్వడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయు రాలు లక్ష్మీ మేడం అవగాహన కల్పించినందుకు ఆమెను అభినందనలు జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నారాయణస్వామి, కృష్ణ నాయక్, జయమ్మ, మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సత్యమయ్య, మహబూబ్ బాషా, చంద్రబాబు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసులు, గ్రామస్తులు విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు. సాని పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ఎనిమిదవ తరగతి పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌తో పాటు మెడల్స్ జ్ఞాపిక యూనివర్శిట్లో స్నాతకోత్సవం జరిగినట్లు ఇవ్వడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయు రాలు లక్ష్మీ మేడం అవగాహన కల్పించినందుకు ఆమెను అభినందనలు జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నారాయణస్వామి, కృష్ణ నాయక్, జయమ్మ, మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సత్యమయ్య, మహబూబ్ బాషా, చంద్రబాబు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసులు, గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలం రాయల చెరువు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకుడు తలారి నాగేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి నాగేష్ గడపగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి హబ్బు భూములను పరిరక్షించి యువతకి ఉపాధి కల్పిస్తాం : బీసీవై

విశాలాంధ్ర-పుట్టపర్తి : లేపాక్షి హబ్ భూములను వైయస్సార్ నాయకుల కబంద హస్తాల నుండి పరిరక్షించి యువతకు ఉపాధి కల్పిస్తామని భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి ఎస్, ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆయన సోమవారం బీసీవై హిందూపురం పార్ల మెంటు అభ్యర్థిగా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా నలుగురు పార్టీ నాయకులు ఆమోదం తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వడ్డెర్ల కులస్తులను అధికార ప్రతిపక్ష పార్టీలు గుర్తించలేదని బీసీవై పార్టీ గుర్తించి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయడానికి అవకాశం కల్పించిందని, మా రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ చేసిన సామాజిక కార్యక్రమాలు, ఆకర్షితులై ఈ పార్టీలో చేరానని, మా పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మా పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. లేపాక్షి హబ్ భూములు కొంతమంది కబంద హస్తాలలో ఉన్నాయని వాటిని పరిరక్షించి అందులో యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల స్థాపన కల్పిస్తామని తెలిపారు. సత్య సాయి జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సాగునీరు, తాగునీరు ,అందించే బృహత్తర పథకానికి శ్రీకారం చుడుతామని, మా గుర్తు చెరకు రైతు గుర్తు అని ఈ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి రైతులకు గిట్టుబాటు ధర, పెట్టుబడి సాయం పంట రుణాలు పంట నష్టపరిహారాలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బీసీవై నాయకులు నాగప్ప సత్యనారాయణ బాలచంద్రారెడ్డి ,నారాయణప్ప జరిపిటి, గంగాధర, శ్రీనాథ్, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో సోమవారం ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర నాయకులు, ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష ఇంటింటికి వెళ్ళి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర్ నారా యణను గెలిపించాలని ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం వచ్చినా గ్రామాల్లో, పట్టణాలలో గాని ఒక నాయకుని దగ్గరికి వెళ్తే కానీ పేదవానికి సంక్షేమ పథకాలు అందేవి కాదన్నారు. అలాంటి పరిస్థితులు మార్చి ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక వైసీపీ ప్రభుత్వందే అన్నారు. అవ్వ, తాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకే వారి ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేసిన ప్రభుత్వం ఒక వైసీపీ ప్రభుత్వమే అన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి అండగా నిలబడి, ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులను విస్మరించిన జగన్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నాయి బ్రాహ్మణులకు ఎవరు ఏం చేశారో చర్చకు సిద్ధమా అంటూ తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ విభాగం నాయకులు సవాల్ విసిరారు. రెండు రోజుల క్రితం వైసీపీ నాయి బ్రాహ్మణ నాయకులు చేసిన వ్యాఖ్యల మీద వారు ఈ విధంగా స్పందించారు. అనంతపురం లోని దగ్గుపాటి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ మా పార్టీ నాయకులకు మేము కండువాలు వేసే కర్మ పట్టలేదన్నారు. దగ్గుపాటి వచ్చినప్పటి నుంచి వైసీపీ నుంచి వస్తున్న వలసలు చూసి తట్టుకోలేక ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. కేవలం 10వేల రూపాయలు ఐదేళ్లలో మూడు సార్లు వేసి ఏదో మొత్తం నాయి బ్రాహ్మణ జాతిని మొత్తం ఉద్ధరించినట్టు చెప్పుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ ఆ రోజుల్లోనే నాయి బ్రాహ్మణులకు సైకిళ్లు, కిట్లు అందించారని గుర్తించారు. అలాగే చంద్రబాబు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు. నాయి బ్రాహ్మణులకు మొదటి నుంచి అధిక ప్రాధాన్యం ఇస్తున్నది తెలుగుదేశం పార్టీనేని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై నాయి బ్రాహ్మణులు టిడిపిలోకి వైసిపి వాళ్ళు చేరితే వారు మీ వారే అనడం సిగ్గు చేటని వారు విమర్శించారు. ఈనెల 30న భారీ స్థాయిలో నాయిబ్రాహ్మణ సభ నిర్వహించ బోతున్నామని ఆ స్పందన ఎలా ఉంటుందో మీరు కూడా వచ్చి చూడాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులంతా టీడీపీ వెంటే ఉంటారని అర్బన్ లో దగ్గుపాటి గెలుపు కోసం పని చేస్తామని వారు స్పష్టం చేశారు. టిడిపి నాయిబ్రాహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్, అనంతపురం పార్ల మెంట్ నాయి బ్రాహ్మణ సాధికార అధ్యక్షులు హరి కృష్ణ, నాయి బ్రాహ్మణ సాధికార అధ్యక్షుడు కడియాల కొండన్న, అర్బన్ నియోజకవర్గం అధ్యక్షుడు సురేంద్ర, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాజు, మల్లికార్జున, తిమ్మప్ప, అక్కమ్మ పాల్గొన్నారు.

అనుమతి లేనిదే సభలు ర్యాలీలు నిర్వహించకూడదు

విశాలాంధ్ర-రాప్తాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారుల పర్మిషన్ లేకుండా ఎటువంటి సభలు ర్యాలీలు నిర్వహించకూడదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంత బాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీల వారు ప్రతి ఒక్కరూ అనుమతి కోసం కనీసం 48 గంటల లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు ప్రతి అనుమతి కోరేవారు పూర్తి వివరాలు, ఎంతమంది ఉంటారు, ఎవరెవరు పాల్గొంటారో వారి పూర్తి వివరాలు ఉండాలన్నారు. రూటు వివరాలను దరఖాస్తు సమయంలో తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ట్రాఫిక్‌కు, ఇబ్బంది కలిగించకూడదన్నారు. ర్యాలీకి అనుమతి ఇచ్చిన తర్వాత ఎలాంటి మత పరమైన, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని, ఇతర వ్యక్తులను దూషించరాదన్నారు. ర్యాలీలు సభల్లో ఎటువంటి మారణాయుధాలు లేదా హాని కలిగించే వస్తువులు వాడరాదన్నారు. వీధుల్లో ర్యాలీలు తదితర వాటిని ఎంసీసీ, ఎన్నికల నిబంధనలు మేరకు జరపాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామంలోని రంగా స్కూల్‌లో సోమవారము 1999-2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరంగయ్య, పాఠశాల కరస్పాండెంట్ భాగ్యలక్ష్మి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులైన తమ విద్యార్థులు ఎంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన తమను గుర్తుంచుకొని తమ అమూల్యమైన సమయాన్ని వదులుకొని తమతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయ కొనియాడారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేమందరం చాలా మంచి స్థితిలో ఉన్నామంటే కారణం తమ ఉపాధ్యాయుడు వెంకటరంగయ్య అని కొనియాడారు. పాఠశాల విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుడు వెంకటరంగయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకి ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-రాప్తాడు: ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి/బోయ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వాల్మీకి ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు అనంతపురం జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్‌సీ అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, కోశాధి. కారి పవన్ కుమార్ సంయుక్తంగా సోమవారం సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 460, ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల్లో చదివి 500, ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్లైన్ మార్కుల జాబితా, స్టడీ సర్టిఫికెట్, కుల, నివాస ధ్రువీకరణ జిరాక్స్ కాపీలను, ఫోన్ నెంబర్ తో సహా ఖచ్చితంగా జతపరచాలన్నారు. ఈ నెల 29వ తేదీలోపు ఆర్ సి హక్కులప్ప అధ్యక్షులు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం డోర్ నెంబర్ 28-787 సంగమేష్ నగర్ అనంతపురం చిరునామాకు దరఖాస్తులను పంపాలన్నారు. దరఖాస్తులను గూగుల్ ఫామ్ ద్వారా పంపవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9440774519, 83090 90406 నంబర్లను సంప్రదించాలన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం ఎస్. అజ్మతుల్లా, భార్య ఎస్.మహబూబి మనవరాలు మహమ్మదీ సుమైరా మొదటి సంవత్సరం పుట్టినరోజు పురస్కరించుకొని పాప తల్లిదండ్రులు జాఫర్ ,హమీద ఆశ్రమంలోని వారికి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి , గండికోట లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరసింహులు హాజరయ్యారు. అదేవిధంగా జాఫర్ అన్నయ్య ఇంతియాజ్ ,బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు. ఆశ్రమం ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారికి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రచారంలోకి దిగిన పరిటాల కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పర్వంలోకి పరిటాల కుటుంబసభ్యులు దిగారు. ఓ వైపు మాజీ మంత్రి పరిటాల సునీత, ఇంకో వైపు శ్రీరామ్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞానతో పాటు పరిటాల రవి సోదరి ఉష, పరిటాల శైలజ ప్రచారం నిర్వహించారు. ముందుగా పరిటాల జ్ఞాన రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లోని ఎగువ కాలనీలో ప్రచారం నిర్వహించారు. సాయంత్రం దిగువ కాలనీలో పర్యటించారు. ఇటు పరిటాల రవి సోదరి ఉష కక్కలపల్లి కాలనీ పంచాయతీలో ఉదయం సుందరయ్య కాలనీ, బిఎస్ఆర్ కాలనీ, సియోన్ పురంలో సాయంత్రం జాకీర్ కొట్టాల, ఆదర్శ నగర్, దండోరా కాలనీ లలో ప్రచారం చేశారు. మరోవైపు పరిటాల శైలజ కక్కలపల్లి పంచాయతీలోని ప్రజాశక్తి కాలనీ, బీజేపీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముగ్గురు బాబు సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇంటింటా ప్రచారం చేస్తూ పరిటాల సునీతకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగారు. అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటువేయాలన్నారు. గతంలో పరిటాల సునీత మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఆ తర్వాత ఇక్కడ అభివృద్ధి కనిపించలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మహిళలకు ఉపయోగపడే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తారని వివరించారు. మహిళా పక్షపాతిగా ఉన్న టీడీపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలే గెలిపిస్తాయి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అనంతపురం అర్బన్ లో మహిళల ప్రచారం సాగుతోంది. ముఖ్యమంగా అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మి ప్రచారంలో జోరు పెంచారు. సోమవారం ఆమె పంచాయతీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళల మధ్య ఆమె ప్రచారం సాగింది. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన నూతన ప్రజా పథకాలే పార్టీని గెలిపిస్తాయిని ఆమె అన్నారు. మదర్ థెరిసా కాలనీ , వికలాంగుల కాలనీ, అజయ్ ఘోష కాలనీ, మైత్రోదయ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి -జనసేన-తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. దగ్గుపాటి ప్రసాద్ ఆదరించాలని అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.అలాగే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెలా మహిళలకు 15వందల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం వంటి పథకాలు ఉన్నాయని అలాగే పింఛన్లు కూడా 4వేలకు పెంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సప్లమెంటరీ, రీ-వెరిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: పదో తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫీజులు స్వీకరణ ఈనెల 23 నుండి 30 వరకు తీసుకోవడం జరుగుతుందని సోమవారం డిఈ ఓ బి. వరలక్ష్మి తెలిపారు. మూడు సబ్జెక్టులు కంటే ఎక్కువ ఉన్నవారు 125 రూ, మూడు సబ్జెక్టులు లేదా అంతకంటే తక్కువ ఉన్నవారు 110, ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ ఫీజుతో అదనంగా 60 చెల్లించవలసి ఉంటుందన్నారు. అపరాధ రుసుముతో మే ఒకటి నుండి 23 వరకు ఫీజులు చెల్లించేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. రీకౌంటింగ్‌కు 500, రీ వెరిఫికేషన్ జవాబు పత్రాల నకలు 1000 ఈనెల 23 నుండి 30 వరకు ఆయా పాఠశాల హెచ్ఎంల లాగిన్‌లో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని తెలిపారు.

అనంత రూరల్ డీఎస్పీ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా అనంతపురం రూరల్ డీఎస్పి వెంకట శివారెడ్డి మరియు స్పెషల్ పార్టీ సిబ్బందితో సోమవారం అనంతపురం రూరల్ మండలం కృష్ణంరెడ్డిపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా మద్యం, నగదు, ఇతర ఉచితాలు అక్రమంగా రవాణా కాకుండా ఉండేందుకు వాహన తనిఖీ చేపట్టినట్లు డి.ఎస్.పి తెలిపారు. అదేవిధంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఉద్దేశించినటువంటి ఎటువంటి వస్తువులనైనా సీజ్ చేసి చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డీఎస్పీతో పాటు ఇటుకల పల్లి సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్ర, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ మహోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శింగనమల : ఈనెల 24వ తేదీ అంటే బుధ వారం, శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శింగనమల నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నట్లు ఎం. వీరాంజనేయులు. తెలిపారు ఈసందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ మన నియోజకవర్గానికి సంబంధించినంతవరకు ఇది ఒక ప్రతిష్టాత్మకమైన ఎన్నికని నన్ను చంద్రబాబు నాయుడు ఒక టిప్పర్ డ్రైవర్ అని, చదువురాని వాడు అని ఎగతాళి చేసి వెళ్లిన చంద్రబాబుకు గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, తమ పెత్తందారీ వర్గం కాక మిగతా అందర్నీ అత్యంత నీచంగా చూసే చంద్రబాబుకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాల్సిందని ఇందులో మొదటి ఘట్టమే నామినేషన్ వేయడం మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఇవి ఒక చారిత్రాత్మకమైన ఎన్నికలని, రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం సగౌరవంగా జీవించేలా ఈ ఐదేళ్లపాటు జగనన్న ఒక పునాది వేశారన్నారు, దీన్ని ముందుకు తీసుకెళ్లాలంటే మళ్లీ జగనన్న రావాల్సిందేనని,ఇంగ్లీష్ మీడియం చదువుతున్న మన పేద పిల్లలు మరింత పెద్ద చదువులు చదవాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్నికలకు సంబంధించి అత్యంత ముఖ్యమైన ఘట్టం నామినేషన్ వేయడమని మీ అందరికీ తెలిసిందే. అందుకే ముందుగానే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనెల 24వ తేదీ బుధవారం నామినేషన్ కార్యక్రమానికి మీరు,మన కార్యకర్తలు, అభిమానులు స కుటుంబ సమేతంగా తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ టీడీపీ విజయం కోసం పని చేద్దాం

విశాలాంధ్ర-కదిరి: త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీ విజయం కోసం పని చెయ్యాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి బా హవుద్దిన్ కోరారు. సోమవారం 14వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్లు మహబూబ్ బాష,రంగారెడ్డి, ఫయాజ్ కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజల సానుభూతి పొంది వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కొంత మంది నాయకులు చెప్పే మాటలు వినకుండా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు . జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న వేధింపుదల వల్ల పారిశ్రామిక వేత్తలు, పొరుగు రాష్ట్రాలకు తరలి వెళుతున్నారని, జగన్ మోహన్ రెడ్డి పాలనకు స్వస్తి పలకాలని వివరించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారాన్ని చేపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా తెలుగుదేశం,భాజపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సహకరించాలని,అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం తెలుగు దేశం,జనసేన,బిజెపి కూటమితో మనమంతా రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా కందికుంటవెంకట ప్రసాద్ ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ ఖాదర్ బాష, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చలివేంద్ర శిబిరాన్ని ప్రారంభించిన డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు భాగం నందు వైద్య, ఆరోగ్య శాఖ వారిచే ఏర్పాటుచేసిన చలివేంద్ర శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈబీ దేవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా వున్నదని ప్రజలు కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, పలుచని కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని, మిట్ట మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్యలో ఎండలో తిరగకుండా ఉండాలని తెలిపారు. అదేవిధంగా నీటిని ఎక్కువగా తాగాలని, మజ్జిగను ఎక్కువగా తీసుకోవాలని, గది ఉష్ణోగ్రతలను తగ్గించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వడదెబ్బకు గురైన వ్యక్తికి చల్లని గాలి అందేలా చూడాలని, దుస్తులు వదులు చేయాలని తెలిపారు. బాధితుడిని సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. మార్చి నుండి జూన్ మధ్యకాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని కొన్నిసార్లు జూలై నెలలో ప్రభావం ఉంటుందన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత,కార్యాలయ పరి పాలన అధికారి గిరిజ, మనోహర్రావు, మలేరియా అధికారి ఓబులు,జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, డిప్యూటీ డెమో త్యాగరాజు, గంగాధర్ కార్యాలయ పర్య వేక్షకులు శ్రీనివాస్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి, కమలాకర్ రాజు పాల్గొన్నారు.